నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 16, మే 2024 పేజీలు: 04

## రఘువీర్ గెలుపునకు కృషి చేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు జానారెడ్డి



# సీఎం సొంత నియోజకవర్గంలో కాంగ్రెస్ దాడులు

## రక్షణ కల్పించాల్సిన పోలీసులే అధికార పార్టీకి వత్తాసు పలకడమేంటి?

- ప్రజాస్వామ్యంలో ప్రజలకు రక్షణ లేకుండా పోతుంది
- అచ్చంపేటలో కౌన్సిలర్ కుటుంబ సభ్యులపై దాడిపై తీవ్రంగా ఖండిస్తున్నాం
- అధికార ప్రభుత్వంలో రౌడీ, గుండాలకు ప్రోత్సహిస్తున్నారు
- న్యాయం జరగకుంటే ఉమెన్ రైట్స్ సంప్రదిస్తాం..
- చట్టం దుర్మార్గులకు చుట్టంగా మారుతుంది
- దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను అరెస్టుచేసి శిక్షించాలి
- జిల్లా వ్యాప్తంగా నయీమ్ ముఠాను ప్రభుత్వం ప్రప్రోత్సహిస్తుంది..
- మీడియా సమావేశంలో మాట్లాడిన జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు, పార్లమెంట్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి పోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ మే 15:

సీఎం సొంత నియోజకవర్గంలో కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీ అచ్చంపేట కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజ్ కుటుంబ సభ్యులపై విచక్షణ రహితంగా మారణ ఆయుధాలతో దాడి చేయడంపై తీవ్రంగా ప్రతిఘటిస్తున్నామని నాగర్ కర్నూలు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల రాజు, పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం అచ్చంపేట పట్టణంలోని కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజ్ ఇంటి దగ్గర మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. పోలీసులు ప్రజలకు రక్షణ కల్పించకుండా ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ వారికి చుట్టంగా మిగతా 2లో..



## కౌన్సిలర్‌పై దాడి ఘటనకు ఎమ్మెల్యే వంశీకృష్ణకు
# ఎలాంటి సంబంధం లేదు

- మాఫియాకు ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం ఉందో చెప్పండి
- మాజీ ఎమ్మెల్యే గువ్వల అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు..
- ఖబడ్దార్ గువ్వల బాల్‌రాజ్ అంటున్న కాంగ్రెస్ నేతలు
- ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ మాటలు గురుగింజ సామెత లాగే..
- గువ్వలకు గుణపాఠం చెప్పినా సిగ్గు లేదు..
- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్
- కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశాన్న యాదవ్

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ మే 15:

అచ్చంపేట పట్టణంలో సాయి నగర్ కాలనీలో మంగళవారం జరిగిన సంఘటన సంఘటనను రాజకీయం చేస్తూ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజు మా ఎమ్మెల్యే వంశీకృష్ణపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకొనే ప్రసక్తే లేదని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మిగతా 2లో..



# సీఎం నియోజకవర్గంలో కాంగ్రెస్ దాడులు

(మొదటిపేజీ తరువాయి..)

మారారని వారు ఆరోపించారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి ఐదు నెలలు కావస్తున్న బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని తీవ్రంగా మండి పడ్డారు. ఒక కౌన్సిలర్ అని కూడా చూడకుండా కాంగ్రె స్ నాయకులు మరణాయుధాలతో దాడి చేసింది కాక మళ్లీ మా పార్టీ నాయకులపై దాడి చేస్తారని ప్రశ్నించా రు. ఇంత జరిగిన పోలీస్ వారు కళ్ళుండి చూడలే నట్లుగా వివరించడం పై తీవ్రంగా మండిపడ్డారు. అధికార ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న పోలీస్ వ్యవస్థ తీరుపై ఘాటుగా ఫైర్ అయ్యారు. జిల్లా వ్యాప్తంగా రౌడీ, గుండా ఇజాలను ప్రభుత్వం ప్రేరేపిస్తుందనీ ఈ సందర్భంగా ఆరోపించారు. నయీం ముఠా అరాచకాలు మళ్లీ ఎక్కువయ్యాయని మండిపడ్డా రు. చట్టం దుర్మార్గులకు చుట్టంగా మలుచుకుంటు న్నారని మండిపడ్డారు. దాడి చేసిన కాంగ్రెస్ నాయకు లపై కేసులో నమోదు చేయకుండా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ వారికి షెల్టర్ ఇచ్చి ప్రేక్షక పాత్ర



వహించడం ఏంటని ప్రశ్నించారు. తప్పు చేసిన వారిని వెనకేసుకొచ్చిన ఎమ్మెల్యేను కూడా పోలీసులు ప్రశ్నించాలని ఈ సందర్భంగా కోరారు. గడిచిన ఐదు నెలల ప్రభుత్వ హయాంలో టిఆర్ఎస్ నేతలపై దాడులు చేయడమే కాకుండా రౌడీ, గుండాల పాలనకు తెర లేపుతున్నారని ఆక్రోసించారు. ఈ నియోజకవర్గంలో మాఫియా, మైనింగ్ రోజురోజుకు పెట్రేగి పోతుందని ఆరోపించారు. తక్షణమే కౌన్సిలర్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు తీవ్రస్థాయిలో ఉద్యృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేసే వరకు స్టేట్, జాతీయ ఉమెన్ రైట్స్ కమిషన్ దగ్గరికి వెళ్లి ఫిర్యాదు చేస్తామనీ తెలిపారు. ఇట్టి విషయంపై జిల్లా ఎస్పీ, పోలీస్ కమిషనర్ లు దాడి చేసిన గుండాల పై కఠిన చర్య తీసుకుని ల చర్యలు తీసుకోవాలని అన్నారు. మా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మరోసారి భరోసా ఇచ్చారు. ఎవరు కూడా అధైర్యపడవద్దని మీ వెంట మేముంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్పర్సన్ నరసింహా గౌడ్, నాయకులు శంకర్, కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కౌన్సిలర్‌పై దాడి ఘటనకు ఎమ్మెల్యే వంశీకృష్ణకు

# ఎలాంటి సంబంధం లేదు

(మొదటిపేజీ తరువాయి..)

కుంద మల్లికార్జున్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాశాన యాదవ్ హెచ్చరించారు. బుధవారం విలేకరుల సమావేశంలో ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసి గువ్వల బాల్‌రాజ్, ప్రవీణ్ కుమార్ ఆరోపణలును తీవ్రంగా ఖండించారు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్ 10సల పాలనలో అనేక అక్రమాలు బూకబ్జాలు, ఇసుక అక్రమ రవాణా, గుప్త నిధుల ఆరోపణలు, బెదిరింపులు చెసి 100 కోట్లు సంపాదన సంపాదించు కున్నాడనీ వారు ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు ప్రజలు తగిన గుణపాఠం చెప్పినా బాలరాజుకు సిగ్గూ రాలేదన్నారు. పోలీసు వ్యవస్థ గురుంచి మాట్లాడుతున్న బిఆర్ యస్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ భారత రాజ్యాంగ మార్చాలన్న కేసీయార్ పార్టీ లో చేరి పోలీసు వ్యవస్థ ను భ్రష్టు పట్టించిన బీఆర్ఎస్ పార్టీ,,, పోలీసు లను బెదిరించిన, మాజీ ఎమ్మెల్యే గువ్వలను పక్కన పెట్టుకొని పోలీసు వ్యవస్థ గురించి మాట్లాడు తున్న ప్రవీణ్ కుమార్, గురిగింజ సమేత తెలుసుకోవాలి అన్నరు. ఇంకో సారి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణపై అసత్య ఆరోపణలు చెస్తే తగిన గుణపాఠం చెప్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ తాలుకా అధ్యక్షుడు మహబూబ్ అలీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతల రాజ్ గోపాల్, చెన్నకేశవ లు. పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో కేంద్ర సాయుధ బలగాల సేవలు భేష్

- ఎస్పీ రక్షిత కే మూర్తి
- అధికారులను ఘనంగా సన్మానించి జ్ఞాపకాలు అందజేసిన ఎస్పి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల బందోబస్తులో భాగంగా స్థానిక పోలీసుల సమన్వయంతో విధులు నిర్వహించిన కేంద్ర సాయుధ బలగాల పనితీరు భేష్ అని జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి అన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆమె కేంద్ర సాయుధ బలగాల ఉన్నతాధికారులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ లు పశ్చిమబెంగాల్ రాష్ట్రం నుంచి ఇక్కడికి వచ్చి స్థానిక పోలీసులతో స్నేహపూర్వకంగా కలిసిపోయి ఎన్నికల విధులను అత్యంత సమర్థవంతంగా నిర్వహించారని అన్నారు. ఈ సందర్భంగా విధులు ముగించుకుని తిరిగి పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి వెళుతున్న కేంద్ర సాయుధ బలగాలకు కృతజ్ఞతలు తెలుపుతూ వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ అధికారులు రాము కుమార్ మండల్, చంద్రకాంత బిశ్వాస్, పివి స్వామి, ఆర్ముడు రిజర్వ్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.





### రఘువీర్ గెలుపునకు కృషి చేసిన

# ప్రతిఒక్కరికి ధన్యవాదాలు

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)–మే 15:** మిర్యాలగూడ పట్టణంలోని కుందూరు రఘువీర్ రెడ్డి కార్యాలయం నందు నిర్వహించిన పత్రికా సమావే శంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజా బం ధువు కుందూరు జానారెడ్డి, మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, డి.సి.సి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపిం చేందుకు కష్టపడి పని చేసి మిర్యాలగూడ నియోజక వర్గంలో 73.34% ఓటింగ్ పోల్ అయ్యేలా పనిచేసిన ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు ప్రత్యేక కృత్షతలు తెలిపారు. అలాగే కుందూరు రఘువీర్ రెడ్డి అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించబోతున్నాడు దానికి మీ అందరి కృషి కారణమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి.యల్.ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

### అంబేద్కర్ యూత్ కమిటీ

# ఆర్థిక సాయం


**నేటి ఫోకస్ న్యూస్ వేములపల్లి మే 15:** వేముల పల్లి మండల పరిధిలోని మొలకపట్నం గ్రామం అంబే ద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన జేరిపోతుల సతీష్‌కి రూ.25వేల, రెమడాల బిక్షంకి రూ.5000 ఆర్థిక సహాయం అంబేద్క ర్ యూత్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి సహాయ సహకారాలు అందిం చిన అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులకి యూత్ కమి టీ అధ్యక్షులు 1,రేమడాల సతీష్ 2, ప్రధాన కార్యదర్శి వల్ల మల్ల పరమేష్, 3, ఉపాధ్యక్షుడు పుట్టల మాదేశ్, 4, సహాయ కార్యదర్శి ఈట నాగరాజు,5, కోశాధికారి జేరిపోతుల తిరుమలేష్ ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేసుకోవాలి

- అడిషనల్ సీఈఓ లోకేష్ కుమార్

**మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 15:** మే 27న నిర్వహించే నల్గొండ, వరంగల్, ఖమ్మం ఎం.ఎల్.సి ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సుల ను సిద్ధం చేసుకుని ఎన్నికల. నిర్వహణకు సమాయత్తం కావాలని అడిషనల్ సీ.ఈ.ఓ లోకేష్ కుమార్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల కార్యాలయం నుండి అడిషనల్ సీఈఓ లోకేష్ కుమార్, జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ అధికారి సర్ఫరాజ్ అహ్మద్‌తో కలిసి హైదరాబాద్ నుండి వరంగల్,నల్గొండ, ఖమ్మం ఎం. ఎల్.సి ఎన్నికలపై పలు జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ వి.సి సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం.డేవిడ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఎం.ఎల్.సి ఎన్నికలకు తమ తమ జిల్లాలోని బ్యాలె ట్ బాక్సులను తయారు చేసుకొని సిద్దముగా ఉంచు కోవాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు లో ఉంటుందని, రోజు వారీ నివేదికలు ఎప్పటిక ప్పుడు పంపాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లా డుతూ.. ఎం.ఎల్.సి ఎన్నికలకు జిల్లాలో అవసరమైన బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, మహబూబాబాద్ ఆర్డీఓ ఎల్.అలివేలు, డి.పి.ఓ, ఎలక్షన్ విభాగం సూపరింటెండెంట్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.







## ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

- గౌరవ అధ్యక్షులు వాకిటి శ్రీధర్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** ఆర్టిసి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్క రించాలని సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వాకిటి శ్రీధర్ అన్నారు. ఇటీ వల పదిమంది ఆర్టీసీ ఉద్యోగులు పదవి విరమణ చేసిన తర్వాత బుధ వారం విశ్రాంత ఉద్యోగ సంఘంలో సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్ర మానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పదవి విరమణ పొందిన విశ్రాం త ఉద్యోగులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులకు ఆసరా పింఛన్ తో పాటు తెల్ల రేషన్ కార్డు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఆర్టీసీ సంస్థ నుంచి వాళ్లకు రావాల్సిన అన్ని బెనిఫిట్స్ త్వరితగతిన ప్రభుత్వం అందజేయాలని కోరారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయుల సంఘంలో చేరిన వారిలో బివి రావు, జెఆర్ రెడ్డి, ఎస్ వి రెడ్డి, భాస్కర్, మన్యం, గోపాల్ రెడ్డి, నాగిరెడ్డి, ఎల్లయ్య, ఖాన్ ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులు కె ఆర్.సి.రెడ్డి, రాఘవరెడ్డి, ఆర్ ఎస్ ఎన్ గౌడ్, ఉపేందర్, ఎస్ ఎం ఎల్, జి జి రెడ్డి, ఎంఎస్ గౌడ్, ఎన్. శ్రీనివాసులు, బి. రాములు, స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### నీలం మధు దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన

## కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

- మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా నీలం మధు గెలుపు ఖాయమన్నా పులిమామిడి రాజు

**ఉమ్మడి మెదక్ జిల్లా నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి బామిని రఘుపతి:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలము చిట్కూల్ గ్రామంలో నీలం మధు క్యాంప్ ఆఫీసు నందు శ్రీమతి. శ్రీ. నీలం కవిత మధు దంపతులకు సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు మరియు ముదిరాజ్ సంఘం జిల్లానాయకులు పులిమామిడి రాజు వారికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ నీలం మధు కవిత దంపతులు ఎల్లవేళలా సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. నీలం మధు ఒక చిన్న స్థాయి వ్యక్తి అని,పేదల బాధలు పంచునే వ్యక్తి అని, అన్నా అని పలుకరిస్తే సమస్యలను పరిష్కరించే వ్యక్తి అని, చిట్కూల్ గ్రామంలో సర్పంచ్ గా ఏక గ్రీవంగా గెలుపొంది, తరువాత తాను %చీవీ=% యువసేన తరపున నిరు పేదలకు, బడుగు బలహీన వర్గాలకు ఎన్నో రకాల సేవలను అందించారని, వీటనన్నింటిని గుర్తించి తెలంగాణ సి ఎం రేవంత్ రెడ్డి గారు మధును పిలిపించి మెదక్ పార్లమెంట్ ఎంపీ టికెట్ ఇచ్చి, వారి వెన్నంటి ఉండి గెలిచి రమ్మని యుద్ధానికి పంపారు. అదేవిధంగా నీలం మధు ముదిరాజ్ ని గెలిపిస్తే రాష్టంలో ముదిరాజులను బిసి-డి నుండి బిసి -ఎ లోనికి మారుస్తానని ఎన్నో సమావేశాల్లో ప్రజల సమక్షంలో తెలియపరిచారని, అందుకే మెదక్ పార్లమెంట్ నందు ఒక బిసి బిడ్డకు ఇంత సపోర్ట్ చేసిన సి ఎం గారికి ప్రజలందరి తరపున ప్రతేక ధన్యవాదాలు తెలిపారు . అదేవిధంగా ముదిరాజులకు తన క్యాబినెట్లో మంత్రి పదవి కూడా ఇస్తానని ప్రజల సమక్షంలో తెలియజేశారని వ్యక్తపరిచారు. అదేవిధంగా నేడు జరిగిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన మన నీలం మధును మెదక్ పార్లమెంట్ ప్రజలు నిండు మనస్సుతో ఆశీర్వదించారని, నేను తెలుసుకున్న సమాచారం ప్రకారం 15 వేల నుండి 20 వేల మెజారిటీతో నీలం మధు గెలుస్తున్నాడని మీడియా సాక్షిగా తెలియపరిచారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ నాయకులు ఎల్గొయి ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బొట్టు వెంకన్న, నర్సిములు, జనార్ధన్, లాడె మల్లేశం, శ్రీనివాస్, ఓయూ నాయకులు సంతోష్, శివ, పిట్టల రమేష్, తిర్మల్, బండి సతీష్, మహేష్, పవన్, నాగరాజు, పిఎం ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, తాలెల్మ రాము, గుణాకర్, చిన్న, నల్ల సాయి, లక్ష్మణ్, సోమశంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.



# ఉమామహేశ్వర ఆలయంలో ఎన్ఆర్ఐ ప్రత్యేక పూజలు..



**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ మే 15:** శ్రీశైల ఉత్తర ముఖద్వారమైన ఉమామహేశ్వ క్షేత్రంలో బుధవారం టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ అడ్వయిజరీ కమిటి మెంబర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బొజ్జ అమరేందర్‌రెడ్డి సహా కుటుంబ సభ్యులతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాపనాశనంగుండం వద్ద పుణ్యస్నానలు ఆచరించి, గణపతిపూజ, అమ్మవారికి కుంకుమార్చన, శివుడికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు ఘనంగా సన్మానించారు. ఆలయ చరిత్ర గూర్చి ఆలయ ప్రధాన అర్చకుడు, రాష్ట్ర స్థాయి ఉత్తమ అర్చకుడు వీరయ్యశాస్త్రి వివరించారు. ఆలయం గతంలో కంటే ఎంతో అభివృద్ధి చెందిందని, ఆలయాభివృద్ధికి పాటు పడిన ఆలయ కమిటి ఛైర్మన్ కందూరి సుధాకర్‌ను ప్రత్యేకంగా అమరేందర్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గీతారెడ్డి, అక్షిత్‌నివేద్‌రెడ్డి, అన్నికారెడ్డి, ఆలయ సిబ్బంది కవికుమార్, రామకృష్ణ, జగన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.